ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 07.05.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆపరేషన్ సింధూర్ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సాయుధ దళాల శౌర్య పరాక్రమలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొనియాడారు.

2. భారత సాయుధ దళాల అజేయ శక్తికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పేర్కొన్నారు.

3. దేశంలో మాతా శిశు ఆరోగ్య సేవలను బలోపేతం చేసే దిశగా జనని పథకాన్ని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది.

4. ఐపిఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు లక్నోలో జరిగే మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడతాయి.

----------------------------

**PM OP-SINDOOR**

ఆపరేషన్ సింధూర్ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సాయుధ దళాల శౌర్య పరాక్రమలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొనియాడారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించే విషయంలో భారతదేశం నిబద్దతతో ఉందని స్పష్టం చేశారు. పహల్గామ్‌లో అమాయక భారతీయులపై దాడి చేసిన వారికి మన సైన్యం ధైర్యం, తగిన బుద్ధి చెప్పిందని మోదీ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై భారత్ ఉక్కు సంకల్పాన్ని, జాతీయ భద్రత పట్ల రాజీలేని నిబద్ధతను ఈ ఆపరేషన్ ప్రతిబింబిస్తుందని అన్నారు. వీర జవానుల పరాక్రమానికి యావత్ దేశం గర్విస్తూ, వారికి సెల్యూట్ చేస్తోందని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**PREZ- OP SINDOOR**

ఆపరేషన్ సింధూర్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా, దేశ సార్వభౌమాధికారానికి, పౌరుల భద్రతకు ముప్పు కలిగించే శక్తులకు వ్యతిరేకంగా భారత్ సంకల్పాన్ని చాటిచెప్పిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభివర్ణించారు. ఆపరేషన్ సింధూర్ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సోషల్ మీడియాలో స్పందిస్తూ, ఈ మిషన్ సాధించిన అసాధారణ విజయం మన సాయుధ దళాల సాటిలేని ధైర్యసాహసాలను, ప్రతిబింబిస్తోందన్నారు. మన సైనికుల శౌర్యం, త్యాగం, వృత్తి నైపుణ్యానికి ఈ రోజు దేశం సెల్యూట్ చేస్తోందని రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**SHAH - OPERATION SINDOOR**

ఆపరేషన్ సిందూర్ భారత సాయుధ దళాల అజేయ శక్తికి నిదర్శనమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. నిఘా వర్గాల చాకచక్యం, రాజకీయ దృఢ సంకల్పంతో సరిహద్దుల ఆవలి ఉగ్రవాదాన్ని తుదముట్టించిన చారిత్రాత్మక దినంగా దీనిని అభివర్ణించారు. శత్రువులు ఎక్కడ దాక్కున్నా తప్పించుకోలేరనే సందేశాన్ని ఈ రోజు అందిస్తుందని, వారు ఎల్లప్పుడూ మన దళాల నిఘా నీడలో ఉంటారని హెచ్చరించారు.

**NSD**

---------------------------

**RAJNATH OP SINDOOR**

ఆపరేషన్ సిందూర్ వార్షికోత్సవం సందర్భంగా భారత సాయుధ దళాల శౌర్యాన్ని ,త్యాగాలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. దేశ సాయుధ దళాల ధైర్యసాహసాలు ,అంకితభావం దేశాన్ని నిరంతరం కాపాడుతున్నాయని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ జాతీయ సంకల్పానికి శక్తివంతమైన చిహ్నంగా నిలుస్తుందని, అత్యవసర సమయాల్లో భారత సాయుధ దళాలు ఎల్లప్పుడూ నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉంటాయని నిరూపించిందన్నారు.

**NSD**

--------------------------

**PROFILE PIC- OP SINDOOR**

ఆపరేషన్ సిందూర్ నేటికి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని, భారత సాయుధ దళాల శౌర్యానికి నివాళిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సోషల్ మీడియా డిస్‌ప్లే పిక్చర్ ను మార్చారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సాయుధ దళాలు ధైర్యసాహసాలను, అచంచలమైన సంకల్పాన్ని ప్రదర్శించాయని, వారి విజయం పట్ల ప్రతి భారతీయుడు గర్విస్తున్నాడని మోదీ అన్నారు.

ప్రధానమంత్రితో పాటు సహచర మంత్రులు కూడా తమ సోషల్ మీడియా డిస్‌ప్లే పిక్చర్లను మార్చారు. ఈ ప్రత్యేక చిత్రంలో నలుపు రంగు నేపథ్యంపై ఆపరేషన్ సిందూర్ అనే పదాలు, వాటి పైన జాతీయ జెండా ఉన్నాయి. దేశ రక్షణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ, సైనికుల పట్ల తమకున్న గౌరవాన్ని చాటుకున్నారు.

**NSD**

--------------------------

**SHIVRAJ – FARMERS**

రైతులు, ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. లక్నోలో పండ్ల ఎగుమతిదారులతో మాట్లాడుతూ.... దేశంలో పండ్ల ఉత్పత్తి, నాణ్యత పెంపుదల, ప్రాసెసింగ్ ఎగుమతులను ప్రోత్సహించడమే రెండు రోజుల ఫ్రూ  హారిజన్ 2026 కార్యక్రమ లక్ష్యం అని పేర్కొన్నారు. పండ్ల రంగానికి దిశానిర్దేశం చేసేందుకు రైతులు, శాస్త్రవేత్తలు, ఎగుమతిదారులను ఒకే వేదికపైకి తీసుకురావడానికి ఈ కార్యక్రమం కృషి చేస్తుందని తెలిపారు.

S / B - **SHIVRAJ**

**NSD**

--------------------------

**MANDAVIYA - JANANI**

దేశంలో మాతా శిశు ఆరోగ్య సేవలను బలోపేతం చేసే దిశగా జనని పథకాన్ని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది.
జనని అనేది ప్రత్యుత్పత్తి వయస్సులో ఉన్న మహిళల డిజిటల్ ఆరోగ్య రికార్డులను సమగ్రంగా పర్యవేక్షణకు రూపొందించిన ఒక డిజిటల్ ప్లాట్‌ఫారమ్. ఇప్పటి వరకు ఈ ప్లాట్‌ఫారమ్‌లో ఒక కోటి 34 లక్షల మంది లబ్ధిదారులు నమోదు చేసుకున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది.
ప్రసవానికి ముందు, ప్రసవానంతర సంరక్షణ, నవజాత శిశు సంరక్షణ, చిన్న పిల్లల సంరక్షణ, అలాగే కుటుంబ నియంత్రణ వంటి మాతా శిశు ఆరోగ్య సేవలకు అంతరాయం లేకుండా పర్యవేక్షించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం.

**NSD**

**--------------------------**

**PRADHAN - CHANDRANATH RATH**

పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ నేత సువేందు అధికారికి సన్నిహితుడైన చంద్రనాథ్ రథ్ హత్యను ప్రస్తావిస్తూ మమతా బెనర్జీ నేతృత్వంలో హింసాత్మక రాజకీయ సంస్కృతికి ఇది మరో నిదర్శనమని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విమర్శించారు. టీఎంసీ భయానక రాజకీయాలకు లొంగనందుకే బీజేపీ కార్యకర్తలను, మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం, హత్యలు చేయడం జరుగుతోందని సామాజిక మాధ్యమం వేదికగా ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో హింసకు, ప్రతీకార చర్యలకు చోటు లేదని మంత్రి స్పష్టం చేశారు.

**NSD**

**--------------------------**

**WB - NEW GOVT**

పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా ఎన్నికైన భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ ప్రమాణ స్వీకార మహోత్సవం, రవీంద్ర జయంతిని పురస్కరించుకుని ఈ శనివారం కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో జరగనుంది. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య నిన్న రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమై, ప్రమాణ స్వీకార ఏర్పాట్లు, ఎన్నికల అనంతర హింసను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

ఈ సమావేశంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, పార్టీ నేతలు సౌమిత్ర ఖాన్, జ్యోతిర్మయ్ సింగ్ మహతో పాల్గొన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు రేపు సమావేశమై తమ శాసనసభాపక్ష నాయకుడిని ఎన్నుకుంటారని భట్టాచార్య తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు జరిగే  ఈ వేడుకకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా,  పలువురు బిజెపి ముఖ్యమంత్రులు హాజరయ్యే అవకాశం ఉంది.

మమతా బెనర్జీ రాజీనామా చేయని పక్షంలో, రాజ్యాంగ నిబంధనల ప్రకారమే ఈ ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**NSD**

--------------------------

**KERALAM CONGRESS PARTY**

కేరళలో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ నాయకుడిని ఎన్నుకునేందుకు నేడు తిరువనంతపురంలో సమావేశం కానున్నారు. రాష్ట్రంలోని 140 స్థానాలకు గానూ 104 సీట్లు గెలుచుకున్న యూడీఎఫ్ కూటమి, గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ చెన్నై నుండి తిరిగి రాగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఆయనను సంప్రదించనుంది. ప్రస్తుతం గవర్నర్ తమిళనాడు అదనపు బాధ్యతల్లో భాగంగా చెన్నైలో ఉన్నారు.

**NSD**

--------------------------

**TVK CHIEF MEET GOVERNOR**

టీవీకే అధినేత జోసెఫ్ విజయ్ ఈరోజు లోక్ భవన్‌లో గవర్నర్ విశ్వనాథ్ అర్లేకర్‌తో రెండోసారి సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం గవర్నర్ కేరళకు బయలుదేరే అవకాశం ఉంది. నిన్న విజయ్ గవర్నర్‌ను కలిసి తన పార్టీ ఎమ్మెల్యేల జాబితాను, కాంగ్రెస్ మద్దతు లేఖను సమర్పించారు. అయితే, మెజారిటీని నిరూపించుకోవడానికి మరికొంత మంది మద్దతు అవసరం ఉంది. ఈ నేపథ్యంలో, వీసీకే నేత తిరుమావళవన్ మాట్లాడుతూ... ఈరోజు జరిగే తమ పార్టీ శాసనసభాపక్ష సమావేశం తర్వాత విజయ్‌కు మద్దతు ఇచ్చే విషయంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

**NSD**

--------------------------

**COMMONWEALTH TABLE TENNIS**

2026 కామన్వెల్త్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు జూలై 27 నుండి ఆగస్టు 2 వరకు ఢిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో జరుగుతాయి. ఢిల్లీ ప్రభుత్వం, టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహించే ఈ పోటీల్లో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్ తో సహా 35కు పైగా దేశాల క్రీడాకారులు పాల్గొంటారు. ముఖ్యమంత్రి రేఖా గుప్తా మాట్లాడుతూ... అంతర్జాతీయ క్రీడలను నిర్వహించడంలో ఢిల్లీకి ఉన్న చరిత్రను ఈ ఈవెంట్ మరింత పెంచుతుందన్నారు. క్రీడాకారులకు, ప్రేక్షకులకు ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలను కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ ఏడు రోజుల ఛాంపియన్‌షిప్‌లో వివిధ విభాగాల్లో పోటీలు జరగనుండగా, ఆగస్టు 2న ఫైనల్స్ నిర్వహిస్తారు.

**NSD**

**-------------------------**

**IMD**

ఈరోజు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, మధ్య మహారాష్ట్ర, కొంకణ్, గోవా, పశ్చిమ బెంగాల్, ఈశాన్య భారత ప్రాంతాల్లో పిడుగులతో కూడిన ఉరుములు, మెరుపులు , తీవ్ర గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అదేవిధంగా ఢిల్లీ, చండీగఢ్, హర్యానా, తూర్పు రాజస్థాన్, జార్ఖండ్, ఒడిశా, పంజాబ్, తెలంగాణ , ఉత్తరాఖండ్‌లో కూడా  ఇటువంటి పరిస్థితులే ఉండవచ్చని పేర్కొంది. రాగల 2 నుండి 3 రోజుల పాటు కేరళ, మాహే, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి , కారైకాల్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.

**NSD**

**-------------------------**

**IPL**

ఐపిఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు లక్నోలోని ఏకానా స్టేడియంలో రాత్రి 7గంటల 30 నిమిషాలకు జరిగే మ్యాచ్ లో  లక్నో సూపర్ జెయింట్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడతాయి. కాగా నిన్న రాత్రి హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ

స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు 33 పరుగుల తేడాతో విజయం సాధించింది.

**NSD**

**-------------------------**

**SHUKLA :: AARTI MP-I 07.05.26**
**WB - NEW GOVT**

The swearing-in of newly elected BJP government in West Bengal will take place at the Brigade Parade Ground in Kolkata on Saturday, on the occasion of Rabindra Jayanti. State BJP president Shamik Bhattacharya met with senior officials at the state secretariat Nabanna yesterday to discuss preparations for the ceremony and measures to curb post-poll violence.

The meeting was attended by BJP's national general secretary and state observer Sunil Bansal, along with party leaders Soumitra Khan and Jyotirmoy Singh Mahato. Mr Bhattacharya later told reporters that the party's newly elected legislators will meet tomorrow to choose their parliamentary leader.

The swearing-in ceremony, scheduled for 10 a.m. on Saturday, may see the presence of Prime Minister Narendra Modi, Home Minister Amit Shah, and several Chief Ministers from BJP-ruled states. Mr Bhattacharya emphasized that if Mamata Banerjee does not resign as Chief Minister, the event will proceed strictly according to constitutional norms.

Meanwhile, police are tightening security around the ceremony. Nearly 4,000 personnel will be deployed, supported by central forces and Quick Response Teams. Surveillance will also be conducted from nearby high-rise buildings to ensure safety.

**SANDIPON DASGUPTA, KOLKATA, MAIL/0754**

**SHUKLA :: AARTI MP-I 07.05.26**
**KERALAM CONGRESS PARTY**

The newly elected Congress MLAs of Keralam will meet at Thiruvananthapuram today to elect their leader. Congress led UDF, which secured 104 out of 140 Assembly seats in the state will approach the

Governor once he reaches Thiruvananthapuram from Chennai. Kerala Governor Rajendra Viswanath Arlerkar, who is also holding the additional charge of Tamil Nadu is in Chennai now. More from our correspondent:

**V/C- SMITHY M PALLURUTHY**

**<><> SMITHY M PALLURUTHY/THIRUVANANTHAPURAM, MAIL, 0730**

**SHUKLA :: AARTI MP-I 07.05.26**

**SHUKLA MP-I 07.05.2026**

**RAJNATH OP SINDOOR**

Defence Minister Rajnath Singh has hailed the valour and sacrifices of the Indian Armed Forces on the anniversary of Operation Sindoor. In a social media post, the Defence Minister underlined that the courage and dedication of country's armed forces continue to safeguard the nation. He added that their actions during the operation reflected unmatched precision, seamless jointness and deep synergy across services, setting a benchmark for modern military operations.

The Defence Minister said, Operation Sindoor stands as a powerful symbol of national resolve and preparedness, showing that the Indian armed forces are always ready to act decisively when it matters most. He emphasized that it also stands testament to India’s steady advance towards achieving Atmanirbharta, enhancing capability while reinforcing resilience.

**<><>BHANU/0736**

**SHUKLA DP-I 07.05.26**

**PM OP-SINDOOR**

Prime Minister Narendra Modi has said that the country remains steadfast in its resolve to defeat terrorism and dismantle its enabling ecosystem. In a social media post on the completion of one year of Operation Sindoor, Mr Modi said that the Indian Armed Forces had displayed unparalleled courage, precision and resolve during the operation. He said the forces gave a fitting response to those who dared to attack

innocent Indians at Pahalgam. Mr Modi also added that the entire nation salutes the armed forces for their valour.

The Prime Minister said Operation Sindoor reflected India’s firm response against terrorism and its unwavering commitment to safeguarding national security. He noted that the operation also highlighted the professionalism, preparedness and coordinated strength of the armed forces. Mr Modi added that the operation showcased the growing jointness among the forces and underlined the strength that India’s pursuit of self-reliance in the defence sector has brought to national security.

**ANKIT/0932 HRS**

**SHUKLA DP-I 07.05.26**

**SHAH - OPERATION SINDOOR**

Union Home Minister Amit Shah has said that Operation Sindoor stands as an epochal mission of India that will always remind the country's enemies of the infallible striking power of the armed forces. In a social media post marking one year of Operation Sindoor, Mr Shah saluted the unparalleled valour of the country's forces. He said, History will remember this as the day of the precise striking power of India's armed forces, meticulous intelligence of the country's agencies, and resolute political will rising together as one to destroy each and every address of terror across the border. Mr Shah said this day will continue to bring the dreadful message to India's enemies that no matter where they hide, they cannot escape. The Minister said, the enemies are always within our sight and the fierce wrath of our firepower.

**<><>DIPENDRA/1005**

**TRIPTI DP-1 07.05.2026**

**PROFILE PIC- OP SINDOOR**

As Operation Sindoor completes one Year today, Prime Minister Narendra Modi has changed his display picture on social media to honour the valour of the Indian Armed Forces. During Operation Sindoor armed forces showcased unparalleled courage, precision and resolve. Every citizen of the country takes pride in their indomitable courage, unwavering

resolve, and dedication to duty. Along with the Prime Minister, his cabinet colleagues have also changed their display pictures across all social media handles. The picture has a black background with the words Operation Sindoor and the national flag on top of it.

**<><>AMAN/1002**

**SHUKLA MP-II**
**07.05.2026**
**COMMONWEALTH TABLE TENNIS**

Delhi will host Commonwealth Table Tennis Championship 2026 at the Thyagraj Stadium, with players from more than 35 countries expected to participate. Jointly organised by Delhi government and Table Tennis Federation of India, the championship will be held from July 27 to August 2. Chief Minister Rekha Gupta announced that Delhi has a long legacy of hosting international sporting events and the championship will further strengthen the city's position on the global sporting map. She said, Delhi government is committed to ensuring world-class infrastructure, seamless arrangements and an excellent sporting environment for players and spectators alike.

Participants from countries like England, Australia, Canada, New Zealand, South Africa, Malaysia, Singapore, Scotland, Wales, Nigeria, Kenya, Jamaica, and Trinidad and Tobago are likely to take part in the tournament. The seven-day championship will feature competitions across multiple categories, with the finals scheduled for August 2. Mrs Gupta said, Thyagraj Stadium will serve as the primary competition and ceremonial venue for the event and added that the championship would showcase the national capital's hosting capabilities, modern infrastructure and sports culture at the international level. She added that the government is working to strengthen sports infrastructure and promote international events in line with the Vision 2036 Olympics mission.

**VISHAL/PTI/0520**

**TRIPTI DP-1 07.05.2026**
**PREZ- OP SINDOOR**

President Droupadi Mumru has called Operation Sindoor as a defining testament to India’s unwavering resolve against terrorism and all forces that threaten our sovereignty and the safety of citizens. In a social media post on the completion of one year of Operation Sindoor, she said that the extraordinary success of this mission reflects the unmatched courage and determination of our Armed Forces. The President said, the brutal attack at Pahalgam was met with befitting and exemplary precision. She reiterated that those who seek to threaten Bharat must know that our nation stands vigilant, united and prepared to respond with strength. President Murmu said, today, the nation salutes the indomitable bravery, sacrifice and professionalism of our soldiers.

**<><> AMAN/1139**

**TRIPTI:: KAMINI DP-I**
**07.05.2026**

**TVK CHIEF MEET GOVERNOR**

In Tamil Nadu, TVK chief Joseph Vijay met Governor Vishwanath Arlekar for the second time at the Lok Bhavan today. It is said the Governor had called him. The Governor is also likely to depart for Kerala after the meeting with him. Yesterday as well, Vijay met the Governor and presented the list of the Party MLAs and also the support letter from Congress. At this juncture, he needed more support to show a majority. VCK leader Thirumavalavan has said that his Party would decide on supporting Vijay after the legislative party meeting today. His party has two MLAs. The left parties have also appealed to the Governor to give the opportunity to form the Government to the single largest party, TVK. It also stated that the majority could be proved on the floor of the Assembly.

<><><> **Joy/Chennai/MAIL/1158**

**TRIPTI DP-I 07.05.26**

**PRADHAN - CHANDRANATH RATH**

Union Education Minister Dharmendra Pradhan has alleged that the murder of Chandranath Rath, close aide of BJP leader Suvendu Adhikari, is yet another grim reminder of the politics culture of violence in politics

unleashed by the Trinamool Congress government led by Mamata Banerjee. In a social media post, Mr Pradhan said, BJP karyakartas and supporters have repeatedly been targeted, attacked, and murdered simply for refusing to surrender to TMC’s politics of fear and intimidation. He alleged that this is not isolated violence, but a deliberate ecosystem of terror designed to crush democratic opposition.

The Minister said, violence and revenge have no place in democracy. Mr Pradhan added that the people of Bengal will not continue to tolerate politics rooted in fear and every act of political violence will be held accountable under the law. He said, the sacrifice of Chandranath Rath and countless BJP karyakartas will not be forgotten or allowed to go in vain. Mr Pradhan said, the fight to restore peace, security, and genuine democratic values in West Bengal will continue with full resolve.

<><>**DIPENDRA/1107**

**TRIPTI DP-I 07.05.26**

**MANDAVIYA - JANANI**

The Ministry of Health and Family Welfare has launched JANANI (Journey of Antenatal, Natal and Neonatal Integrated Care) as a significant step towards strengthening maternal and child healthcare services in the country. JANANI is a digital platform designed to comprehensively monitor and maintain digital health records of women during their reproductive age. The Ministry said, till date, one crore 34 lakh beneficiaries have registered in this platform. It aims to ensure seamless tracking of maternal and child health services, covering antenatal care, delivery, postnatal care, newborn care, home-based newborn and young child care, and family planning.

**<><> DIPENDRA/1159**